సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 01, ఫిబ్రవరి 2025 పేజీలు - 8



# ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్గొండ జిల్లా బ్యూరో*

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 3న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం నల్గొండ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.

# పిఆర్ఆర్ సేవలు అభినందనీయం

**డి.ఎస్.పి శివరాం రెడ్డి**







వివరాలు 3లో

# కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుంది

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





*నల్గొండ జిల్లా బ్యూరో*

కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు.సిబ్బంది అందరూ సకాలంలో ఆసుపత్రికి రావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలతో పాటు, సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ బాగా పనిచేస్తుండటం పట్ల ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని అభినందించారు. కేతపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి అవసరమైన లేబర్ రూమ్‌ను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రసవాలకు సంబంధించి మిగతా 3లో

# స్వర్ణగిరిలో శ్రీ సుదర్శన నార సింహ హవనం



భువనగిరి, మేజర్‌న్యూస్ : చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణ లతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రో చ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# కోదాడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా అడిషనల్ కలెక్టర్

కోదాడ, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. అందులో భాగంగా కోదాడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా అరి సెల కలెక్టర్ రాంబాబును కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ నియమించారు. ఈ మేరకు శుక్రవారం అడిషనల్ కలెక్టర్ రాంబాబు కోదాడ మున్సిపాలిటీలో స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. స్పెషల్ ఆఫీసర్‌కు కమిషనర్ రమాదేవి తోపాటు మున్సిపల్ అధికారులు సిబ్బంది స్వాగతం పలికారు.



సూర్య



### శ్రీశ్రీశ్రీ ప్రాచీన శివరామ క్షేత్ర ఆలయం మౌళిక వసతులకు

# 10 లక్షల విరాళం అందజేత





మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ప్రాచీన శివ రామ క్షేత్ర ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా వసతిగృహం, సమావేశ మందిరం లేక భక్తులు, పాలకవర్గం సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విష యం తెలుసుకున్న మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు ముందు వచ్చి ఆలయానికి వసతి గృహం సమావేశ మందిరంలో నిర్మాణం చేపడతామని తమ సొంత ఖర్చులతో పది లక్షల రూపాయలతో శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి వసతి గృహం, సమావేశ మందిరానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన శివరామ క్షేత్ర ఆలయం కోరిన వారికి కొంగు బంగారంగా నిలుస్తుంది అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు వసతి గృహం లేక ఇబ్బందులు పడేవారని అవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం సమావేశాన్ని నిర్వహించుటకు సమావేశం మందిరం లేక సభ్యులు ఇబ్బందులను దృష్టిలో ఉంచు కొని మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. అనంతరం ఆలయా నికి 10 లక్షల రూపాయల నిర్మాణానికి ముందుకు వచ్చిన పాలకూర నరసింహ రమాదేవి దంపతులను స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, చేనేత సంఘం మండల అధ్యక్షులు మిర్యాల మధుకర్, కంచర్ల వెంకన్న, యాస రాణి దినేష్, ఈధ శరత్ బాబు గంజి బిక్షం, బొడ్డు యాదయ్య, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# గడపగడపకు తెలుగుదేశం పార్టీ

## రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయ్ కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర నాయకులు డాక్టర్. విజయకుమార్ అన్నారు. దేవర కొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలం మాల్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆదేశాల మేరకు చింతపల్లి మండల సీనియర్ నాయకులు డాక్టర్. విజయ్ కుమార్, దోటి సంతోష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో గడపగడపకు తిరుగుతూ సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్. విజయకుమార్ మాట్లాడుతూ రూ.100తో సభ్యత్వం పొందితే రెండేళ్ల పాటు రూ 5 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగు దేశం పార్టీ బలోపేత దిశగా పయనిస్తుందని, త్వరలో తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు. సభ్యత నమోదులో ప్రతి ఒక్క కార్యకర్త సైనికు లుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్, ఎదుల సాలయ్య, రెడ్డగొని పెద్దయ, పోకల యాదమ్మ, ఈదుల జంగయ్య, జయమ్మ, సూరు జంగిర్, పార్వతమ్మ, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో ఆర్యవైశ్య కుల దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ శ్రీదేవి, మాల్ పట్టణ అధ్యక్షుడు వాస శ్రీనివాస్, పూజారి పాండ్యన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు ఉన్నారు. మహిళలు, కుంకుమార్చన, కన్యకా పరమేశ్వరి జీవిత చరిత్ర పారాయణం నిర్వహించారు.

## స్థానిక సంస్థగత ఎన్నికలలో ప్రతి కార్యకర్త

# బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

### – గంగిడి మనోహర్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషియాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చౌటుప్పల పురపాలిక కేంద్రంలోని పద్మశ్రీ వేడుకల మందిరంలో భారతీయ జనతా పార్టీమున్సిపల్, మండల శాఖ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్, కైరంకొండ అశోక్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీ య జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో బలపరిచిన అభ్యర్థిని గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమిష్టిగా వెళ్లాలని కార్యకర్తలను కోరారు. అనం తరం నూతన మండల, మున్సిపల్ అధ్యక్షులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం, రమణగోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, చినుకని మల్లేష్ యాదవ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పాలకూర జంగయ్య, ఉడుగు యాదయ్య, కాయితి రమేష్, శాగ చంద్రశేఖర్ రెడ్డి,వనం ధనంజయ, మునగాల రాజశేఖర్ రెడ్డి, పబ్బు వంశీ, దిండు భాస్కర్, అల్మాసిపేట గౌతమ్, సృజన్, వినయ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మోషిన్ మొబైల్ ప్రారంభోత్సవం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని మసీదు గల్లీలో ఏర్పాటుచేసిన మొసిన్ మొబైల్‌ను పలువురు సందర్శించారు. పలువురు శుభాకాంక్షలు తెలిపారు. చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.



# ఉత్తమ సేవలకు.. ఉన్నత పురస్కారం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఉబ్బు నరసింహకి నల్లగొండ జిల్లా స్థాయి ఉత్తమ వైద్య అధికారిగా అవార్డు దక్కాయి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ వైద్య అధికారిగా అవార్డు అందుకున్నారు. వైద్యవృత్తిలో ఉంటూ సమాజ సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్యంపై విస్తృతంగా ప్రచా రం చేస్తున్న డాక్టర్ నరసింహకి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ దేవేంద ర్, ఆరుట్ల లింగస్వామి, శాలువాతో పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో బోయ రాము, బోయ లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, కత్తుల రవి, ఆరుట్ల నరేష్, ఊదరి నరసింహ, ఉదరి మహేష్, ఆరుట్ల నరేష్, బొడ్డు శ్రవణ్ కుమార్, ఉదరి శ్రీనివాస్, బోదుల లింగస్వామి, ఉదరి రాకేష్, ఆరుట్ల విగ్నేష్ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో


# రోడ్డు భద్రతా వారోత్సవాల పై అవగాహన



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం స్థానిక యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా యాదగిరి గుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ పాఠశాల విద్యార్థులకు రోడ్డు క్రాస్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లల యొక్క తల్లిదండ్రులు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగించాలి, ఎందుకు ఉపయోగించాలో అదేవిధంగా కారులో ప్రయాణించేట ప్పుడు ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ ధరించాలని వాటి వల్ల ఉపయోగాలు తెలియజేసి నారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ముందు వాహనాల వేగం గురించి అదేవిధంగా పాఠశాల విద్యార్థులు రోడ్డు క్రాస్ చేసేటప్పుడు వారికి ఏర్పడే ఇబ్బందుల గురించి స్థానిక ట్రాఫిక్ సిఐ దృష్టికి తెలియజేయగా వెంటనే స్కూల్ ముందు బ్యారికెట్స్ ఏర్పాటు చేసి వాహనాల వేగం నియంత్రిస్తానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీధర్ రెడ్డి, సలీం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# ప్రజాయుద్ధనౌక గద్దరన్న జయంతి

హాలియా, మేజర్‌న్యూస్ : ఉద్యమ కారుడిగా, మహా విప్లవ కవిగా తన జీవితాన్ని బడుగు బలహీనవర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. తుది శ్వాశ వరకు అణగారిన వర్గాల కోసమే పాటుపడి, తన పాటతో జనం గుండెల్లో చిరస్తాయిగా నిలిచిపోయిన ప్రజా గాయకుడు గద్దర్ అన్న జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము ఈ కార్యక్రమం లో దళిత సంఘు నాయకులు. గద్దర్ అన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ ఇవ్వాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ తక్షణమే అమలు చేయాలని సిపిఐ రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకుశుక్రవారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణను కలిసి వినతిపత్రాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి నాలుగు పథకాలను అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయ కుండా మండలంలో ఒకే గ్రామానికి అమలు చేయడం సరి కాదన్నారు. అదేవిధంగా వానాకాలంలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి నేటికి కూడా కొంతమంది బోనస్ రాని రైతులు ఉన్నారని, రెండు లక్షల దాటిన వారికి రుణమాఫీ వర్తింపజేసి తక్షణమే ప్రభుత్వం వారి ఖాతాలో నిధులను జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, బత్తినేని హనుమంత రావు, శ్రీనివాసరావు, ఏలూరి నాగయ్య, సామినేని సుబ్బారావు, కనగాల కొండయ్య, అలవాల గురవయ్య, తూమాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వినియోగదారులకు చేరువలో మరిన్ని నాణ్యమైన సేవలు

**- కొడారి వెంకటేష్**



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ, పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలను అందించడానికి “వారధి సర్వీసెస్” ఆన్ లైన్ సంస్థ కృషి చేస్తుందని సామాజిక కార్యకర్తలు కొడారి వెంకటేష్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం భువనగిరి కిసాన్‌నగర్‌లో వారధి సర్వీసెస్ ఆన్ లైన్ సేవలను వారు ప్రారంభించి మాట్లాడారు. భువనగిరి పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు అన్ని రకాల ఆన్ లైన్ సేవలు, మొబైల్, డిటిఎచ్ రిచార్జీ సేవలు అందించే వారధి సర్వీసెస్ ఆన్ లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. నాణ్యమైన, సత్వర సేవలను అందించిన వినియోగదారుల మన్ననలు పొందాలని వారధి సర్వీసెస్ యాజమాన్యంకు సూచించారు. వారధి సర్వీసెస్ ఆన్‌లైన్ సేవల ప్రారంభ కార్యక్రమంలో సంస్థ యాజమాన్యం చుక్కల రాము, మెండె అంజయ్య, స్థానిక నాయకులు పుట్ట వీరేష్, బాత్క అశోక్, నక్కల చిరంజీవి, మర్రి పాండు, బెల్లి చంద్రశేఖర్, మధుకర్, ఎడ్ల సత్తిరెడ్డి, చందుపట్ల సుజిత్, హమీద్ పాల్గొన్నారు.

## సకినాల శివకుమార్ జ్ఞాపకార్థం

# బాడీ ఫ్రీజర్ అందచేత

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పనక బండ అయ్యప్ప రైస్ మిల్లుకు చెందిన సకినాల ఉమారాణి, వెంకటయ్య కుమారుడు శివకుమార్ జ్ఞాపకార్థం శుక్రవారం పనక బండ గ్రామపంచాయతీకి బాడీ ఫ్రీజర్‌ను బహుకరించారు. అనంతరం శివకుమార్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని పాండు, బత్తిని తిరుమలేష్, పొన్నబోయిన రమేష్, బత్తిని హనుమంతు, బత్తిని ధర్మయ్య, బత్తిని గోపాల్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# “బీసీ యుద్ధభేరి”సభను విజయవంతం చేయండి

**- హరినాథ్ గౌడ్**




భువనగిరి, మేజర్‌న్యూస్ : 02 - 02 - 2025న వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగబోయే బీసీ యుద్ధ బేరి సభ ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని భువనగిరి బార్ అసోసియేషన్ హాల్‌లో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.హరినాథ్ గౌడ్, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు మృతి పట్ల సంతాపం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు పట్టణానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు మేకల భాస్కర్ రాయుడు(84) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా పలువురు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. భాస్కర్ రాయుడు మృతదేహం పై సిపిఐ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు చేడె చంద్రయ్య ఎర్ర జెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, తాడూరు లక్ష్మీ నర్సయ్య, పోచం కన్నయ్య, బత్తిని శ్రీనివాసులు, నిలిగొండ అశోక్, బోయిని ఉప్పలయ్య, పెండెం వెంకటేశ్వర్లు, గొలుసుల యాదగిరి, గంగదేవి చంద్రయ్య, సాయిలు, సిహెచ్ అడివయ్య, రేణిగుంట్ల కోటయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల భూమి కబ్జా పై ఫిర్యాదు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండలంలోని దత్తప్పగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాల భూమి ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్‌కు, ఇంచార్జ్ ఎంఈఓ గోపాల్ రెడ్డికి వినతి పత్రాలు అందచేశారు. దత్తప్పగూడెం గ్రామానికి చెందిన డోకోరు వెంకట్ రెడ్డి స్థానిక బంధువులతోతో కలసి గణతంత్ర దినోత్సవం ఎవరు లేని సమయంలో దౌర్జన్యంగా జెసిబి తో చెట్లను, పాఠశాల ప్రహారిని ధ్వంసం చేశారని, అట్టి భూమిని కబ్జా చేశారని ఫిర్యాదులో నాయకులు తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు అసెస్మెంట్ చేయకుండా ఉండటంతో గ్రామాలలో ప్రభుత్వ భూములు అన్ని కబ్జాకు గురవుతున్నాయని ఆరోపించారు. ఈ ఘటనకు కారకులైన వారిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్, నల్ల పోగుల వెంకన్న, ఎల్ బాలనర్సయ్య, నాయిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# పౌర్ణమి ఫోక్ టీవీ నృత్యశాల ప్రారంభం

**మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రత్న నగర్ నందు గల రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గరలో నూతనంగా పౌర్ణమి ఫోక్ టీవీ సారాధ్యంలో నృత్యశాల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ చౌటుప్పల్‌లో నృత్యాశాల ఏర్పాటు చేయడం శుభ పరిణా మం అని కొనియాడారు. విద్యార్థులలో, యువతులలో నృత్య కళ వెలికి తీయడం కోసం ప్రయత్నం చేసిన వ్యవస్థాపకులకు నిర్వాహకులకు అభినందించారు. అనంతరం నృత్య శాల వ్యవస్థాపకులు ఆకుల శ్రీకాంత్ రెడ్డి, ధీరజ్‌లు మాట్లాడుతూ లలిత కళలో భాగంగా నృత్యకళ అత్యద్భుతమైనదని ఊహించి భరతనాట్యం,కూచిపూడి కేరళ నుండి శిక్షకులు పి.కార్తిక సారథ్యంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. శారీరక దారుఢ్యం కోసం శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని చౌటుప్పల్ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, గోపనగోని లక్ష్మణ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, నాయకులు దుబ్బాక ఆకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యడి రవితేజ కుటుంబాన్ని పరామర్శించిన చినుకని శివప్రసాద్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఇటీవల అమెరికా కాల్పులో మరణించిన చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కొయ్యడి రవితేజ కుటుంబాన్ని తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతు ధైర్యాన్ని నింపి నిరంతరం సహస్ర ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్య సమస్యల దృష్ట్యా హెూమియో మందులు వారి తండ్రికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు, బండ శేఖర్, అంతటి నరేష్ పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐకి సూర్య క్యాలెండర్ అందజేత



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రజాస్వా మ్యంలో పాత్రికేయుల పాత్ర కీలమని చౌటు ప్పల్ ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రం లోని ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్‌కి చౌటుప్పల్ సూర్య విలేఖరి చినుకని యువ రాజు శుక్రవారం కార్యాలయంలో సూర్య క్యాలెండరు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతటి నరేష్, ప్రజాపతి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

### సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే

# ఎమ్మార్పీఎస్ సభకు బయలుదేరి వెళ్లిన అనుబంధ సంఘాల నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మందకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగే ఎమ్మార్పీఎస్ సభకు మండలం నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు శుక్రవారం భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన నిర్వహించే సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పద్మశ్రీ అవార్డు వరించిన తరువాత మందకృష్ణ మాదిగ మొదటిసారి సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావడం ఈ సభకు ప్రత్యేకతను సంతరించుకున్నదని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాదిగ, మండల అధ్యక్షులు గంగాధరి లక్ష్మణ్, గంట రవిశంకర్, కోశాధికారి మాదాస్ దయాకర్, మహిళా జిల్లా విభాగం నవల, యశోద, కొమ్ము విజయలక్ష్మి, నాయకులు పాల్వాయి మహేష్, గణేష్, శ్రీకాంత్, డప్పు శ్రీను, నాయకపు మల్లేష్, ఇరుగు కిరణ్, ఘంట రామకృష్ణ, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : మిట్టపల్లి వారి పెండ్లి మహోత్సవంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అనుముల మండల కేంద్రం, హాలియ మున్సిపాలిటీ పరిధిలో గల లక్ష్మీ నరసింహ స్వామి గార్డెన్స్ నందు అనుముల గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మిట్టపల్లి ప్రవీణ-మిట్టపల్లి కరుణాకర్(బిల్ కలెక్టర్, హాలియ మున్సిపాలిటీ) ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వధూవరులు రుచిత(రమ్య)-నాగసాయి కుమార్‌లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, షేక్ ముస్తాఫ, మిట్టపల్లి శ్రీనివాస్, కాకునూరి నారాయణ, అనుముల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధరలకు అనుగుణంగా రైస్‌మిల్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా పార్‌బాయిల్డ్ రైస్‌మిల్ డ్రై వర్ల వేతనాలు పెంచాలని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ రైస్‌మిల్లుల యజమాన్యాలను కోరారు. శుక్రవారం స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లుల డ్రై వర్ల వేతన ఒప్పందంపై రైస్‌మిల్లుల యజమాన్యాలు కార్మిక సంఘాల నాయకులతో కలసి సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడుతూ రైస్‌మిల్ డ్రై వర్లకు 8 గంటల పనివిధానాన్ని కొనసాగించాలని, పిఎఫ్, ఈఎస్ఐ కొనసాగించని రైస్‌మిల్లుల యజమాన్యాలపై చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి నరసింహారావు, గెల్లి అప్పారావు, బిఆర్ఎస్‌కెవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య గౌడ్, సలిగంటి జానయ్య, సల్వాది సైదులు, పర్వతాలు, శీతల రోషపతి, గుండెబోయిన వెంకన్న, ఎర్రయ్య పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని జనచైతన్య ట్రస్ట్ సభ్యులు ఎలక్ట్రికల్ షాపు నిర్వాహకులు సమీర్‌ను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సమీర్ ఎలక్ట్రికల్ షాపు ప్రారంభోత్సవంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొని సమీర్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎలక్ట్రికల్ షాను ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఎలక్ట్రికల్ షాపు నందు లభించే వివిధ రకాల వస్తువులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోని వ్యాపార అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పార సాయి, పిల్లి శివ శంకర్, కోడిమెల లక్ష్మణ్, దగ్గుపాటి రమేష్, జయంత్, నాగరాజు, లీలా, కృష్ణ, గౌతమ్, సమీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు అందించిన సేవలు మరువలేనివి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఉద్యోగిగా గత 40 సంవత్సరాలుగా కేశగాని వెంకటేశ్వర్లు రైతులకు అందించిన సేవలు మరువలేనివని పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని వెంకటేశ్వర్లు దంపతులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సీఈవో నిడిగొండ కనకయ్య, సంఘ డైరక్టర్లు మంగళగిరి కృష్ణ, చనగాని సాంబయ్య, బానోతు సైదులు, వీరస్వామి, కామళ్ల సుకన్య, బొల్లేపల్లి రామనాథం, పెమ్మగాని వెంకటేశ్వర్లు, కడప రజిత, సిబ్బంది పాలెల్లి అంజయ్య, సాయిలు, హరీష్, శ్రీను పాల్గొన్నారు.

# మీలా జయంతి సందర్భంగా రోగులకు అల్పాహారం పంపిణీ

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పివిసి వ్యవస్థాపకులు స్వర్గీయ మీలా సత్యనారాయణ 94వ జయంతి సందర్భంగా శుక్రవారం సూర్యాపేట ఏరియా ఆసుపత్రి నందు పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీభానుపురి సేవా బృందం సభ్యులు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మీలా సత్యనారాయణ సుధాకర్ పివిసి సంస్థను స్థాపించి వేలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. మారుతి విద్యానికేతన్ పాఠశాలను స్థాపించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారన్నారు. సుధా బ్యాంక్‌ను స్థాపించి చిన్న వ్యాపారులకు రుణాలు అందజేస్తూ సహకార బ్యాంకులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సమాజ సేవకుడిగా, నాయకుడిగా ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహక సమావేశానికి తరలివెళ్లిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

చింతలపాలెం, మేజర్‌న్యూస్ః ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చే యాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు సాంస్కృతిక సభ విజయవంతంలో భాగంగా శుక్రవారం సూర్యాపేటలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన లక్ష డప్పుల వెయ్యి గొంతుల సన్నాహక సదస్సుకు ఎంఆర్‌పిఎస్ మండల ఉపాధ్యక్షుడు రామారావు ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు చింతిరాల రవి, చింతిరాల నాగేశ్వర రావు, చింతిరాల కృష్ణ, చింతిరాల యలమంద, కూరాకుల రమేష్ పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయాలి

### – మున్సిపాలిటి ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః ఇంటి పన్నులు వందశాతం వ సూళ్లు చేయాలని మున్సిపాలిటి ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించాలని, వార్డులలో శానిటేషన్ పనులను ప్రతిరోజు చేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డు అధికారుల విధి విధానాల గురించి ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, ఇంచార్జి ఏఈ స్వాతి, ఆర్ఐ సైదులు, సూపర్‌వైజర్లు జానీ, వెంకటేశ్వర్లు, వివిధ విభాగాధిపతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని, నాణ్యమైన బ్రాండెడ్ దుస్తుల అమ్మకం ద్వారా మంచిపేరు సంపాదించాలని మున్సిపల్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణం 44వ వార్డులోని కొత్తబస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్‌లియన్ న్యూట్రెండ్స్ వస్త్ర దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిత్యం రద్దీగా ఉండే ఎంజి రోడ్డులో యువత, పిల్లల కోసం ఆధునిక బ్రాండెడ్ షోరూం ప్రారంభించడం హర్షణీయమన్నారు. వ్యాపార వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ షోరూం యజమానులు వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా పట్టణంలోనే అన్ని రకాల మోడల్స్ కలిగిన షోరూమ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల వీరమల్లు గంగాభవాని, దుకాణ యజమానులు అక్కినపల్లి జానకిరాం, బత్తుల సుభాషిణిరెడ్డి, రేపాల సుధీర్ రెడ్డి, రేపాల దేవేందర్ రెడ్డి, ఎల్గూరి వెంకటేషం గౌడ్, కొప్పుల రాంరెడ్డి, జంగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయండి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోపగాని రవికుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్‌లో జాతీయ సమితి సమావేశాల కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అఖిల భారత విద్యార్థి సమైక్య యొక్క జాతీయ సమావేశాలు ఫిబ్రవరి 9, 10న హైద్రాబాద్‌లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశాలకు జిల్లా నుండి పెద్దఎత్తున విద్యార్థి నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 1936 ఆగష్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఆవిర్భవించి బ్రిటీష్ పరాయిపాలకుల బానిస సంకెళ్ళ నుంచి మాతృభూమి విముక్తికై స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మొట్టమొదటి విద్యార్థి సంఘం అని, 89 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక విప్లవ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో అనునిత్యం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ముందుందన్నారు. విద్యార్థుల సమస్యల మీద జాతీయ సమితి సమావేశంలో చర్చించడం జరగుతుందని, అందువల్ల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థి నాయకులు సమితి సమావేశాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు రాజేష్, నవీన్, మహేష్, రాజు, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# భక్తంజనేయ సంస్థ కార్యదర్శి వసంత ఘనంగా జన్మదిన వేడుకలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ కోశాధికారి సిరి ప్రగడ వసంతకు జన్మదిన శుభాకాంక్షలు. శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుందరయ్య కాలనీలోని అంగన్వాడి పిల్లలకు శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షుడు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ ముఖ్య సలహాదారులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ, సహాయ కార్యదర్శి మాద సైదులు, రాము, అంగన్వాడీ టీచర్ కే.సుజాత తదితరులు పాల్గొని స్వీట్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు అంగన్వాడి పిల్లలకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భక్తాంజనేయ సేవా సంస్థ యొక్క కార్యవర్గం సిరి ప్రగడ వసంత ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ దేవున్ని ప్రార్థించినారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించింది

## బొమ్మరబోయిన నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలో ఎన్‌జి కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయినా నాగార్జున ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన విద్య రంగానికి నిధులు కేటాయించక పోవడంతో సిగ్గు చేటు అదే విధంగా విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీస్ రీంబస్మెంట్, విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్షిప్‌లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని మండి పడ్డారు అదే విధంగా గురుకుల పాఠశాలలకు నిధులు ఇవ్వకుండా పెంచిన డైట్ చార్జీలను అమలు చేయ కుండా 50 మంది విద్యార్థులు చనిపోవడానికి ప్రభుత్వమే కారణమని విమర్శిం చారు కేసీఆర్ ప్రభుత్వంలో దేవలయలుగా ఉన్న గురుకులాలు నేడు కాంగ్రెస్ పాలనలో స్మాషణలుగా మారి విద్యార్థులు గురుకులాలు రావాలంటేనే భయపడి పారిపోతున్నారని హెచ్చరించారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి విద్యార్థులు సమస్యలను పరిష్కరించాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి జిల్లా నాయకులు నోముల శంకర్ యాదవ్, వంటల చేతన్, క్రాంతి కుమార్, గజ్జి నాని యాదవ్ మెదబోయిన రాజు, సింగారి శివ, రాకేష్, ఉమేష్, సైదులు, నాగరాజు వెంకన్న, రాజ్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ సహజం

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం డిప్యూటి సూపరింటిండెంట్ గాజుల దాసు, ఆర్టీసీ కండక్టర్ మైస యాకస్వామిల ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగంలో ఉన్నప్పు చేసిన సేవలను పదవీ విరమణ పొందిన రోజు గుర్తుకొస్తుందని ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని తెలిపారు. ఏండ్ల తరబడి ఆర్టీసీలో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలను సమయానుసారం బస్సులను ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా విధులు నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి శేష జీవితం భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్‌చారి, అకౌంటెంట్ జివిఎల్‌రావు, సూపరింటిండెండ్ పుల్లయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈదుల శంకరయ్య, ప్రభాకర్, పివి రావు, వెంకన్న, గ్యారెజ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

## – మున్సిపాలిటీలలో వందశాతం పన్నులు వసూలు చేయాలి

## – మున్సిపాలిటి ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః వచ్చే వేసవిలో ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.శుక్రవారం మున్సిపాలిటి కార్యాలయంలో మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి,జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు మున్సిపల్ కార్యాలయ విభాగా. దిపతులతో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024- 2025 ఆస్తి పన్ను,ఇంటి ఒంటి నీటి పన్ను,వాణిజ్య పన్ను వందశాతం వసూలు చేయాలని ఆదేశించారు.ఎల్ఆర్ఎస్ పథకానికి సంబంధించిన మొత్తం దరఖాస్తులను ఆన్‌లైన్ పూర్తి చేయవలసినదిగా అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రతిరోజు పారిశుద్ధ్యం పనులు చేస్తూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషన ర్ కె.శ్రీనివాస్‌రెడ్డి,వినోద్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, జేఏవో శ్రీధర్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, వివిధ విభాగాధితపులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవాసవీ కన్యాకపరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు




హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సత్రం నందు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవ వేడుక లను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలో నిర్వహించిన కన్యకా పరమేశ్వరీ అమ్మవారి శోభాయాత్రలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. అనంతరం వాసవి కన్యకాపరమేశ్వరీ భవనం నందు అమ్మవారికి కుంకుమార్చన, పూర్ణాహుతి కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధల తో నిర్వహించారు. కార్యక్రమంలో ఓరుగంటి నరసింహారావు, పొలిశెట్టి నరసింహారావు, తొడుపునూరి శేఖర్,కరాలపాటి పాపారావు,వీరవల్లి వెంకటేశ్వర్లు, ఉప్పల వెంకటేశ్వర్లు,చేపూరి అనంతరాములు,పొలిశెట్టి ఝాన్సీరాణి, తిపిరిశెట్టి ప్రవ ళిక,కొండా లీల, పొలిశెట్టి వెంకటేశ్వర్లు,ఓరుగంటి నాగేశ్వరరావు, అయ్యప్ప,బచ్చు రామారావు,లక్ష్మణరావు పాల్గొన్నారు.

# సోమప్ప దేవాలయంలో లడ్డూ, కొబ్బరికాయల వేలం పాట

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ఫిబ్రవరి నెలలో జరిగే మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని మండల పరిధిలోని గల సోమప్ప దేవాలయంలో శుక్రవారం లడ్డూ,కొబ్బరికాయల వేలం పాటను నిర్వహించారు.ఈ వేలం పాటలో రూ. 85వేలకు లడ్డూ వేలంపాటను గడ్డం శ్రీనివాసరెడ్డి, కొబ్బరికాయల వేలంపాటను ఒక లక్షా 50 వేలకు సిహెచ్ ఉపేందర్ దక్కించుకున్నారు.కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శంభిరెడ్డి,ఆలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి, ఆలయ చైర్మన్ చితనూరు సత్యనారాయణ, వైస్ చైర్మన్ లోడంగి లక్ష్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు పెండెం సైదులు, రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి,షేక్ రహీం, ప్రవీణ్,అజయ్,సంజీవరెడ్డి,కృష్ణారావు, వెంకయ్య,సైదులు,గోవర్ధన్, రవి,సోందు భుజంగరావు,అజిత్,కరుణాకర్,మన్నయ్య, శ్రీను,రంగప్ప, శ్రీనివాస్,వెంకన్న,విజయ్, సత్తార్,లక్ష్మణ్,యశ్వంత్,సురేష్ పాల్గొన్నారు.

# వరిపంట పోలాలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి జావేద్ శుక్రవారం పరిశీలించారు.చిట్ట రకాలను సాగు చేస్తున్న రైతుల పొలాలలో తల్లి కర్రలు,పిల్ల కర్రలు ఈనడం జరుగుతుందని రైతులు సమస్యను తెలియజేశారు. ఎక్కడెక్కడ అయితే సమస్య ఉన్నదో పొలాలను పరిశీలించారు. ఈ సమస్యల అధికరంగా 110 నుండి 120 రోజుల పంట కాలం గల వరి పైరు సాగు చేస్తున్నవారు, నవంబర్ నెలలో విత్తనం వేసుకున్న వారికి చలి కారణంగా ఈ సమస్య అధికంగా ఉన్నదని, తక్కువ పంట కాలం గల వరి పైరుకు చలి తట్టుకునే స్వభావం ఉందని కారణంగా తల్లి కర్రలు ఈనడం వలన ఈ సమస్య వస్తుందని ఏవో తెలిపారు. సరైన పోషకాలను పిచికారీ చేయడం వలన ఈ సమస్యను కొంతవరకు అధిగమించవచ్చుని, చల్లి తగ్గి ఎండ మంచిగా ఉన్నట్లయితే పొలాలు తొందరగా రికవరీ అయ్యే అవకాశం ఉందన్నారు. విత్తన సమస్య ఏమైనా ఉన్నదా అని తెలియం కొరకు శాస్త్రవేత్తలు పరిశీలించాలని జిల్లా అధికారులకు నివేదిక పంపినట్లు ఏవో తెలిపారు. మై సీడ్ కంపెనీ సంబంధించిన చిట్టిరకం విత్తనాలను నాట్లు పెట్టుకున్న రైతులు ఎవరైనా ఈ సమస్యను ఎదరురైనట్లయితే వెంటనే వ్యవసాయ అధికారులకు, సీడ్ బిల్లుల జిరాక్స్ కాఫీ వివరాలు తెలియజేయాలని ఆయన రైతులను కోరారు. కార్యక్రమంలో ఏఈవోలు,రైతులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు వందల మంది ప్రాణాలు కాపాడతారు

## – సూర్యాపేట ఆర్టీవో సురేష్‌రెడ్డి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః డాక్టర్ ఆపరేషన్ థియేటర్‌లో ఒక ప్రాణాన్ని కాపాడితే, డ్రైవర్లు వందల మంది ప్రాణాలను కాపాడతారని అలాంటి డ్రైవర్లు దేవుళ్లతో సమానమని సూర్యాపేట ఆర్టీవో సురేష్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు మీద వెళ్లేటప్పుడు ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించాలన్నారు.పాదాచారులు జీబ్రాక్రాసిం గ్ మీదుగా రోడ్డు దాటాలని, లేని పక్షంలో రోడ్డుకు ఇరువైపుల చూసుకుని దాటాలన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలు అయిన మరణించిన వారు 80 శాతం మంది ఉన్నారన్నారు.తలకు గాయాలై మరణించకపోయినట్లయితే సంవత్సరాల కొద్ది కోమాలో ఉండే అవకాశం ఉందన్నారు.డబ్ల్యూహెచ్‌వో సర్వే చేసిన ప్రకారం 2023-2024 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య దాదాపు 1.70 వేల ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని,ఒకవేళ నడిపితే వారి తల్లిదండ్రుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోనబడతాయని అన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ జయప్రకాష్‌రెడ్డి, ఆదిత్య, రాజ్ మహమ్మద్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ విక్రమ్‌కుమార్, సతీష్‌కుమార్, చరణ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# యువత స్వశక్తితో ఎదగాలి

## – ఎమ్మెల్యే బాలునాయక్






నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : పోలేపల్లి స్టేజి దగ్గర శ్రీ అక్షయ ఎంటర్‌ప్రైజెస్‌ను ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. షాపు యజమాని అయిన నేరడుగొమ్ము మండల యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం ఆంజనేయులుకు ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. స్వశక్తితో ఎదిగే వాళ్లకు మా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు, మందులు, ఎరువులు అందించి రైతుల మన్ననలను పొందాలన్నారు.యువత స్వశక్తితో ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వ రెడ్డి, జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ ఎంపిటిసిలు యుగేందర్ రెడ్డి, గడ్డం వెంకటయ్య యాదవ్, గిరి యాదయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్ పాప నాయక్, న్యూస్ టుడే యూట్యూబ్ నాగటి హరీష్, మండల నాయకులు కుంభం రామకృష్ణ గౌడ్, కనకటి కృష్ణ, నిరంజన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామాపురం ఎంపీటీసీ పరిధిని అలాగే కొనసాగించాలి

## – నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరిత నగేష్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నామాపురం గ్రామ ఎంపీటీసీ పరిధిని అలాగే కొనసాగించాలని నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరితనాగేష్ గ్రామ ప్రజలతో కలిసి గట్టుప్పల్ ఎంపిడిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 ప్రాదేశిక ప్రకారం నామాపురం ఎంపీటీసీ వర్ధిని అలాగే కొనసాగించాలని నామపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నాగేష్ డిమాండ్ చేశారు. ఈ వారు మాట్లాడుతూ మొదటిసారిగా రాష్ట్రంలో ఎంపీటీసీల వ్యవస్థ 1996సంవత్సరంలో ఏర్పడిందని అప్పటి నుండి నేటి వరకు నామపురం ప్రాదేశిక నియోజకవర్గంగా కొనసాగడం జరిగిందని అన్నారు. నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలం లో, గత కొన్ని సంవత్సరాలుగా మర్రిగూడ మండలంలో కొనసాగిన నామాపురం, ఆంతంపేట గ్రామాలను నూతనంగా ఏర్పాటు చేసిన గట్టుప్పల్ మండలంలో గ్రామాలను కలుపడం సంతోశమని అన్నారు. మర్రిగూడలో ఎంపీటీసీల వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నామాపురం గ్రామం ఎంపీటీసీ పరిధిగా కొనసాగినదని ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు నామపురం గ్రామాన్ని మరొక గ్రామముతో కలిపి ఎంపీటీసీ పరిదిని ఏర్పాటు చేయకుండా యధావిధిగా కొనసాగించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శంకర్, సింగారం భాస్కర్, బీమనపల్లి నర్సింహా, శ్రీను, బిక్షం, సైదులు ప్రజలు పాల్గొన్నారు.



## రానున్న రోజులలో

# కాంగ్రెస్ భవిష్యత్తును వారే తేల్చుకోవాలి

## – మంద కృష్ణ మాదిగ




భువనగిరి, మేజర్‌న్యూస్ : యదాద్రి భువనగిరి జిల్లా సన్నాహక దప్పుల ప్రదర్శన, సభకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ జరగాని సాంస్కృతిక ప్రదర్శన ఫిబ్రవరి 7 తేదిన హైదరాబాద్‌లో జరగనుంది. మన ఆవేదన మనగోడు ఈ ప్రభుత్వానికి వినిపించేందుకు లక్షల దప్పులతో సిద్ధం అవుతున్నాం. గ్రామాలలో ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలంటే డప్పే ముఖ్యం. లక్షల డప్పుల గుండె చప్పుడు ప్రభుత్వం వింటే మంచిది. లేకుంటే భవిష్యత్తును వారే తేల్చుకోవాలి.హైదరాబాద్ సాంస్కృతిక ప్రదర్శన వచ్చే ప్రతి ఒక్కరు డప్పుతోనే రావాలి. వర్గీకరణ ముందుగా అమలు చేస్తా అన్న ముఖ్యమంత్రి రేవంత్ ఎవరి మాటల తలవొగ్గి వర్గీకరణ అమలు చేయడం లేదు.ఆశలు నిరాశాలు చేసి ఉద్యోగులను భర్తీ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి, వర్గీకరణ అమలు చేయకుండా, ఉద్యోగులు భర్తీ చేస్తుండు. ఎస్.సి వర్గీకరణ అడ్డుకుంటుంది మాలలలోని కొంతమంది స్వార్ధపరులు. వాళ్లకు అంత శక్తి ఎలా వచ్చింది. వర్గీకరణకు అనుకూలంగా మూడు కమీషన్లు తీర్పు ఇచ్చింది వర్గీకరణకు అనుకూలంగా మూడు సార్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఎస్సీ వర్గీకరణ అడ్డుతగులుతుంది కాంగ్రెస్ పార్టీలోని మాలలే బీసీలకు నాయకత్వం వహించిన ఆర్ కృష్ణయ్య పది ఏండ్ల లో నాలుగు కండువాలు మార్చాడు పదవులు వచ్చాయి. 36 సంవత్సరాలుగా ఏ పదవి తీసుకోలేదు, ఏ కండువా మార్చలేదు. అన్ని పార్టీలు, అందరూ ప్రదానమంత్రులు వర్గీకరణకు అనుకూలంగా ఉన్న అడ్డుకుంటుంది కాంగ్రెస్ పార్టీలోని మాలలే ముల్లు అంనతరాములు, జి వెంకటస్వామి కుటుంబాలే వర్గీకరణను అడ్డుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ పెంచి పోషిస్తుంది మాలలేనే కాంగ్రెస్ పార్టీలో సోనియాగాంధీ తర్వాత ఏకకాలంలో మూడు పదవులు తెచ్చుకున్నారు మాలలే. అది జి.వెంకట్ స్వామి కుటుంబం ఎస్.సి వర్గీకరణ చేస్తే అమలు చేస్తే, రేవంత్ రెడ్డి పదవి తీసేస్తాం అంటున్నారు కాంగ్రెస్ పార్టీలోని మాలలు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు, లక్షల డప్పుల ప్రదర్శనకి లక్షలాదిగా డప్పులతో హైదరాబాద్‌కి తరలిరావాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు సందేల శ్రీనివాస్ మాదిగ ,మంద శంకర్ మాదిగ మీసాల గణేష్, దుబ్బ దానయ్య మాదిగ, బోయ లింగస్వామి మాదిగ, జేరిపోతుల కరుణాకర్ మాదిగ, కొల్లూరి హరీష్ మాదిగ కోళ్ల జహంగీర్ మాదిగ, నాగరం అంజయ్య మాదిగ బండారు రవివర్ధన్ మాదిగ, బట్టు రామచంద్రయ్య మాదిగ బర్రె జహంగీర్, వేముల అశోక్, కనుకుంట్ల జయ, రేణుక, నరికడప మధు మాదిగ, సిర్పంగా సుభాష్ సిర్పంగా శివలింగం, గందమల్ల మనోజ్ మాదిగ కొల్లూరి రాజు, దర్గాయి హరిప్రసాద్, బండారు శివశంకర్ మాదిగ, కనుకుంట్ల రమేష్ కోటి, మెడి కొటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేయాలి

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్, కోదాడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ రాంబాబు

### కోదాడ మున్సిపాల్టీ మాస్టర్ ప్లాన్ సర్వేని ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాల్టీలో నూరు శాతం ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేయాలని మున్సిపాలిటీ అధికారులకి జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి పి.రాంబాబు సూచించారు. శుక్రవారం కోదాడ పురపాలక సంఘ కార్యాలయంలో వివిధ విభాగముల అధిపతులతో సమీక్షా సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో యల్.ఆర్. యస్. స్కీమ్ క్రింద వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, పట్టణములో పారిశుధ్య కార్యక్రమములు రోజు వారీగా నిర్వహించవలసినదిగా ఆదేశించినారు. తదుపరి కట్టకొమ్ముగూడెం బైపాస్ రోడ్డు ఖాళీ స్థలములో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ తయారిలో భాగంగా అన్ మ్యాన్ ఏరియల్ వెహికిల్ (యుఏవి/డ్రోన్) ద్వారా సర్వేను ప్రారంభించినారు. ఈ మాస్టర్ ప్లాన్ తయారిలో పాల్గొను సర్వే ఆఫ్ ఇండియా టీమ్ వారిని వివరములు అడిగి తెలుసుకున్నారు. త్వరగా సర్వే కార్యక్రమమును పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఏ.రమాదేవి, డిస్ట్రిక్ట్ టౌన్ ప్లానింగ్ అధికారి మాధవి, టౌన్ ప్లానింగ్ అధికారి జి.రమేష్, మేనేజరు బి.సాయిలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ యమ్. ప్రసాద్, అకౌంటెంట్ షేక్ హమీద్ బాబా, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ అధికారులతో సమీక్ష జరుపుతున్న స్పెషలాఫీసర్ రాంబాబు



డ్రోన్ సర్వేను ప్రారంభించి పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ రాంబాబు